**పల్లవి :**

ఎప్పుడుగాని రాడో యెంత తడవాయ, కాలి
చప్పుడాలకించి మతి జల్లురనెనమ్మా

**చరణాలు :**

ఇద్దర మదిరిపాటు యేకాంతాన నాడుకొన్న
సుద్దులు తలచి మేను చురుకనెనమ్మా
పెద్దగా కస్తూరి బొట్టు పెట్టిననాతడు గోర
దిద్దుట తలచి మేను దిగులనెనమ్మా

పాయక ఆతడు నేను పవ్వళించే యింటివంక
పోయి పోయి కడు చిన్నబోతినోయమ్మా
తోయపు గుబ్బల చన్నుదోయి మీద వాడొత్తిన
పాయపు చంద్రుల జూచి భ్రమసితివనమ్మా

కూడిన సౌఖ్యము లందు కొదలేని వావి నా-
వేడుక మతి తలచి వెరగాయనమ్మా
యీదులేని తిరువేంకటేశు డిదె నాతోడ
నాడినట్టె నాచిత్తమలరించెనమ్మా

*(V-46)*